జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 25-6-2025
పేజీలు : 6




## ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన

# దరఖాస్తుల పరిష్కారం

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

- ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి
- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



## గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై

# అసెంబ్లీ వేదికగా చర్చ

సీఎం రేవంత్ రెడ్డి

18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయల వ్యయం

రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి   రాఘవ పూర్ రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్



రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో   సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు,  సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

5

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ -24: గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్దంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న





# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

ప్రతి ఒక్కరు భాగస్వామ్యలై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం

: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,

మాదక ద్రవ్యల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 24:** గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యలై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో జరుగుతున్న అవగాహన కార్యక్రమాలలో బాగంగా మంగళవారం జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగినది.

మిగతా 6లో...

## జర్నలిస్టుల కనీస అవసరాలు సమకూరుస్తా

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,జూన్ 24,(ప్రజాజ్యోతి):**జర్నలిస్టుల కనీస అవసరాలైనా ఇళ్ల స్థలాలు,శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం సమకూరుస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనము,ఇళ్ల స్థలాలు అతి త్వరలో అందే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు రావు,ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,ఎంపీడీవో స్వరూప,తహసీల్దార్ కిరణ్ కుమార్,సీఐ నీలం రవి,వివిధ శాఖల అధికారులు,నాయకులు నారాయణ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,మ్యాకల మల్లేశం,కడారి మల్లేశం,లింగాల అజయ్,ముత్యం శంకర్,అజయ్ గౌడ్,జలెందర్,చింటూ,వినోద్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు బండ నరసింహ రెడ్డి,ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ఇండ్లలో దొంగల బీభత్సం

**- రెండు తులాల బంగారం చోరీ**

**- రూ.13 వేల నగదు చోరీ**

**- భయబ్రాంతులకు గురవుతున్న రెండు గ్రామాల ప్రజలు**



**మల్లాపూర్ జూన్ 24, ప్రజాజ్యోతి:**మండలంలోని కూస్తాపూర్, రత్నాపూర్ గ్రామాలలో దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం అర్ధరాత్రి ఏకంగా ఐదు ఇండ్లలో దొంగతనాలకు పాల్పడ్డారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుస్తాపూర్ గ్రామానికి చెందిన పిప్పర రమేష్ ఇంటిలో నిద్రిస్తుండగా తన పెద్ద కుమారుడు ఉద్యోగరీత్యా బెంగళూరు లో ఉద్యోగం చేస్తున్న క్రమంలో తన ఇంటికి తాళం వేసి వెళ్లగా ఇంటి తాళం పగలగొట్టిన ఒకటిన్నర తులాల బంగారం, అలాగే రూ. 3వేల నగదు దొంగిలించారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఇంటిలో అర్ధ తులం బంగారం, మిగితా వారి ఇండ్లలో రూ.10వేల నగదును గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు తెలిపారు. ఒక్కసారిగా రెండు గ్రామాలలో నాలుగు ఇళ్లలో, ఒక బెల్ట్ షాపులో దొంగలు బీభత్సం సృష్టించడంతో రెండు గ్రామంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇండ్లలో దొంగతనం చేశారని పిప్పర రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాజు తెలిపారు.

## పైపు లైన్ లీకేజీ తో చెరువును తలపిస్తున్న రహదారి..



**ఇల్లందకుంట,జూన్24( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో పైపులైన్ లీకేజీ తో రహదారి పైన గుంత ఏర్పడి అది చెరువును తలపించే విధంగా ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోవలసిన అధికారులు అబివృద్ధి పనులు గాలికి వదిలేయడంతో ప్రజలు తాగే మంచినీరు లీకేజ్ ల ద్వారా మురుగునీరుగా పైపుల ద్వారా రావడం జరుగుతుందని అన్నారు. నిత్యం ఈ రహదారి వెంబడి మండల పరిషత్ ఉన్నత అధికారులు ,విద్యార్థులు, గ్రామ ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని అన్నారు. ఉన్నత అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ పైపులను లీకేజీ మరమ్మతులు చేసి రహదారికి మరమ్మతులు చేయాలని అన్నారు. లేనియెడల ప్రజలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయుల పాత్రే కీలకం

### -పోస్ట్ ఆఫీస్ బీమా బాండ్లను అందజేస్తున్న బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ రఘు



**మల్లాపూర్ జూన్ 24,ప్రజాజ్యోతి:**
ప్రజల సమస్యలకి ప్రభుత్వాలకి వారధిగా పాత్రికేయలే కీలక పాత్ర పోషిస్తారని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు గోపిటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలో సుమారు 40 మంది విలేకరులకు ప్రధానమంత్రి పోస్టల్ ప్రమాద బీమా పథకాన్ని చేయించి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పత్రికేయులందరికి రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుతన్ని కోరారు.ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా వస్తున్నారని 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖా మంత్రి వర్యులు అమిత్ షా,ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యూ ఐజేయు మండల అధ్యక్షుడు గుగ్గిళ రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సభవత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి నిమిషకవి రాజేష్,కోశాధికారి బద్ధం శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు చింతలూరి రంజిత్, తోట శేఖర్, మల్లేష్,బద్ధం రామచందర్, మధుకర్, అశోక్ రెడ్డి,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు లవంగ శివకుమార్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,జూన్ 24,(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పర్యటించిన ఆయన అప్పారావుపేట గ్రామానికి చెందిన పొన్నం హన్మంతు,నాచుపల్లి గ్రామానికి చెందిన బొడ్డెల్లి నాయికయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి రైతు భీమా పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రమాద భీమా సహాయం 5లక్షల రూపాయల ప్రొసీడింగ్ పేపర్లను అందించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ లకు సంబందించిన 22లక్షల2వేల552 విలువగల 22 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు,ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ఎంపీడీవో స్వరూప,తహసిల్దార్ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వం ద్యేయం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్



**ఇల్లందకుంట,జూన్24( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం కేంద్రంలో రైతులకు వర్షాకాలం పంటకు సంబంధించిన రైతు భరోసానిధులు సకాలంలో వేసి రైతులకు అండగా నిలిచిన కాంగ్రెస్ మంత్రుల చిత్రపటాలకు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన రైతు భరోసా పథకంతో రైతులకి నేరుగా వారి అకౌంట్ లలో ఎకరాకు 6000 చొప్పున రైతులందరికీ రైతు భరోసనిధులు సకాలంలో వేసి రైతుల కళ్ళల్లో ఆనందం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి ధన్యవాదాలు తెలిపారు.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.ఇల్లందకుంట మండలానికి సంబంధించిమా 10670 మంది రైతులకు గాను 11 కోట్ల 42 లక్షల 17 వేల 328 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, ఎక్కేటి సంజీవరెడ్డి, గూడెపు ఓదెలు, పెద్ది శివకుమార్, ధర్మకర్తలు గుడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎడ్ల కిషన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల స్వామి, మిట్ట మోహన్ రావు, మూడెడ్ల రమేష్, బండి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే రైతు రాజ్యం కోనరావుపేటలో రైతు భరోసా సంబరాలు

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**




కోనరావుపేట:జూన్.24(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పాలనలోనే రైతు రాజ్యం సాధ్యమవుతుందని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లను పంచారు..అనంతరం రైతువేదికలో సీఎంప్రసంగాన్నివీక్షించిసంబరాలనుజరుపుకున్నారు.ఈసందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ,ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగాఎన్నోసంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా,సన్నవడ్లకు బోనస్ లను అందించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాల్లపల్లి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ గుప్తా సుద్దాల మాజీ సర్పంచ్ కచ్చకాయలు బాలరాజు గొట్టే రుక్మిణి,గోపాల్, మానుక సత్యం శ్రీధర్,చారి, నాగండ్ల భూమేష్,రమేష్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలు బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) , జూన్ -24

బోనాల ఉత్సవాలు బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన నిర్వహిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఎంబీసీ కార్పొరేషన్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూన్ 29 వరకు జరిగే బోనాల ఉత్సవాలలో బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన విక్రయాలు చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఆసక్తిగల వారు హైదరాబాద్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం పక్కన స్టాల్ సందర్శించాలని, ఇందులో మట్టి పాత్రలు, నీరా స్టాల్, వెదురు వస్తువులు, హ్యాండ్ లూమ్స్ (పోచంపల్లి ఇక్కత్ గద్వాల్, నారాయణ పేట్), పూసలు , తదితర సామాగ్రి అందుబాటులో పెట్టడం జరుగుతుందని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# వీణవంక మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలాభిషేకం



**వీణవంక జూన్ 24:(ప్రజా జ్యోతి)**

ప్రజా ప్రభుత్వంలో రైతులకు న్యాయం వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాసులు కాల్చి,స్వీట్లు పంచారు.వారు మాట్లాడుతూ.తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల విడుదల చేసి రైతులకు రైతు భరోసా ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు. రైతులను రుణమాఫీ తో పాటు రైతు భరోసా 200 యూనిట్ల కరెంటు తదితర పథకాలు అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి మండల రైతులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి,కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదాసి సునీల్,సతీష్, ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వోరెం శ్రీనివాస్,మోటం శ్రీనివాస్,శ్రీ పాల్ రెడ్డి,ఏల మధుసూదన్,జగన్ రెడ్డి, గాజుల శ్రీనివాస్,రాస పెల్లి సంపత్,కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ పై పారిశుధ్య కార్మికుడి ఆత్మహత్య యత్నం

**ఇల్లందకుంట,జూన్24 ( ప్రజాజ్యోతి ):**



ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామపంచాయతీ లో 15సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న తనను అధికారులు పర్మినెంట్ కాకుండా కొందరు చేస్తున్నారని మనస్తాపం చెంది పర్లపల్లి మల్లేష్ అనే వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి గడ్డి మందు తాగే ప్రయత్నం చేశాడు.. ఇల్లందకుంట ట్రైనీ ఎస్సై దీపక్ కుమార్ బాధితునికి నచ్చచెప్పి అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చి కిందకి దింపి కుటుంబ సభ్యులకు అప్పగించారు.వైద్య చికిత్స కోసం ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లేదు

**-బిజెపిని విమర్శిస్తే నీకు పుట్టగతులు ఉండవు**

**జమ్మికుంట, జూన్24( ప్రజాజ్యోతి ):**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి లేదని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు.. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకుల రాజేందర్ మాట్లాడుతూ బండి సంజయ్ మంత్రిగా తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగించడంలో చాలా మేరకు సక్సెస్ అయ్యారు అని అన్నారు.. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తొలిఏడాదిలోనే వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని అన్నారు. కరీంనగర్, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో జాప్యం జరుగుతున్న విషయాన్ని గుర్తించిన కేంద్ర మంత్రి పలుమార్లు సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు నాటికి ఉప్పల్ ఆర్వోబీ పనులు పూర్తి కాకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే అన్నారు. కరీంనగర్ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణంలో ఇబ్బందులను అధిగమించేందుకు రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వాటిని అధిగమించేలా చేయడంతోపాటు పనులను వేగవంతం చేయించడంలో సఫలీకృతులయ్యారు. అట్లాగే కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలు గతంలో వారానికి ఒకసారి మాత్రమే వచ్చేది. దానిని రెండుసార్లు పొడిగించేలా చేసిన కేంద్ర మంత్రి ఇకపై వారానికి 4 సార్లు రైలు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ



ఇవ్వడంతోపాటు ఈ మేరకు రైల్వే శాఖ ఉన్నతాధికారులకు లేఖ కూడా రాశారు. అతి త్వరలో దీనిపై సానుకూల నిర్ణయం రాబోతోందని తెలిపారు.. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గాల వారీగా నిధులను కేటాయిస్తూ పని చేస్తున్న బండి సంజయ్ ని విమర్శించే హక్కు హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి లేదని గుర్తు చేశారు.. హుజురాబాద్ నియోజకవర్గం హైదరాబాదులో పనికిమాలిన రాజకీయాలు చేస్తూ ఏదోరకంగా వార్త ఛానల్ లో కనిపించాలనే ఉద్దేశంతో కాంట్రవర్సీలు చేస్తున్నారే తప్ప నియోజకవర్గ అభివృద్ధికి పని చేసింది ఏం లేదని దుయ్యబట్టారు.. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ , జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు , మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్ , భూత అధ్యక్షుడు దొగుల రవి తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి వరద కాలువను కాపాడండి

**తహశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన 26వ వార్డు ప్రజలు**

**జమ్మికుంట, జూన్ 24 (ప్రజాజ్యోతి)**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబందించిన భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న భూ అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని మంగళవారం జమ్మికుంట తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందించిన 26 వ వార్డు ప్రజలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 647 లో గల శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రక్కన ఉన్నటువంటి వరద కాలువ రోడ్డు స్థలాన్ని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జా చేసి తప్పుడు పత్రాలు సృష్టించి,ప్రభుత్వ స్థలంలో హద్దు రాయలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నాలు చేయడం జరుగుతుందని ఇట్టి స్థలం ఆక్రమణకు గురైతే పైన నివాసం ఉండే వందలాది గృహాలకు వరద నీరు చేరి చాలా ఇబ్బందులు పడటం జరుగుతుందని మీరు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. భూ అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడి వార్డు ప్రజలకు న్యాయం చేయాలని తహసిల్దార్ కు వార్డు ప్రజలు కోరారు.



# ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు**

**ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి**

**ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి**

**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**

**లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ 24:**
ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ లు జే. అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్, బి.గంగయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కళిందిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**జమ్మికుంట, జూన్24( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం లో రైతు భరోసా సంబరాలు, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, నాయకులు మాట్లాడుతూ, ఇప్పటివరకు ఒక కోటి 49 లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, మంత్రి శ్రీధర్ బాబు కి, డిసిసి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ కి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పొనగంటి సురేష్, బిట్ల మోహన్, రాజకొమురు, కుమార్, వెంకన్న, సతీష్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి ని కలిసిన ప్రముఖులు



**జమ్మికుంట, జూన్24( ప్రజాజ్యోతి):**
హన్మకొండ జిల్లా కాజీపేట ఏసిపి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పింగళి ప్రశాంత్ రెడ్డి నీ జమ్మికుంట ప్రాంతానికి చెందిన ప్రముఖులు మంగళవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ గొప్ప మానవతవాదిగా పేరునుందారు. అదే సమయంలో జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం నిత్య జన గణ అనే మహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి జమ్మికుంట ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలిపారు. అదేవిదంగా కాజీపేట ఏసీపీగా ,ఈ ప్రాంతానికి కూడా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ గొప్ప ఖ్యాతిని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నర్సిని కేదారి,ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ అంబాల ప్రభాకర్,జగన్ పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంక్ అధికారుల అవస్థలు

**బయ్యారం, జూన్ 24. ప్రజా జ్యోతి:**
తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది. దీనితో మండలంలో రైతులు బ్యాంకుల వద్ద వారి ఖాతాలోని డబ్బులు తీసుకునేందుకు రైతులు బ్యాంకుల వద్ద క్యూ కట్టారు. మండలంలో 29 జీపీలు 17 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. రైతు కుటుంబాలకు సుమారుగా 22 కోట్ల రూపాయలను రైతు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా మండల కేంద్రములోని ఎస్బిఐ బ్యాంకు వద్ద డబ్బుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వినియోగదారులు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

### ఎస్పై ప్రశాంత్ రెడ్డి



**కోనరావుపేట:జూన్.24(ప్రజా జ్యోతి)**
డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని కోనరావుపేట ఎస్పై ప్రశాంత్ రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ వారోత్సవాల్లో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ. డ్రగ్స్ తో యువత జీవితం విచ్ఛిన్నమవుతుందని, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితిలో ఉండాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ , పోలీస్ సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక

**ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం,**

**సంక్షేమం కోసం కృషి చేస్తాం**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు**



**జమ్మికుంట, జూన్24 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట మండల కమిటీని ప్రకటించారు.. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి నియామకపు పత్రాలు అందజేశారు. జమ్మికుంట మండల ఉపాధ్యక్షులుగా యామ రవీందర్, బొమ్మకంటి రవీంద్రాచారి లను, ప్రధాన కార్యదర్శిగా పాకాల మల్లారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయత్వంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతమవుతుందని చెప్పారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవించాలని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం నిత్యం కృషి చేస్తుందని తెలిపారు.ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దీనికోసం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, మండల అధ్యక్షులు పొట్టాల మల్లేష్, టౌన్ అధ్యక్షులు మారపల్లి అంజన్న, బొమ్మకంటి రవీంద్రాచారి, పాకాల మల్లారెడ్డి,మొగిలి, మల్లయ్య, పవన్, జావేద్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై

# అసెంబ్లీ వేదికగా చర్చ : సీఎం రేవంత్ రెడ్డి

**18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయల వ్యయం**

**రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ -24:**
గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డ లు కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ నినాదాలతో పశువులు బాసారని అన్నారు. భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని అన్నారు. రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు.కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని అన్నారు. రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం విమర్శించారు. గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాల చే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితలను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం**

**: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**

**మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 24:** గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో జరుగుతున్న అవగాహన కార్యక్రమాలలో బాగంగా మంగళవారం జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. నేడు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం మేము డ్రగ్స్ తీసుకొము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, బీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో రైతు భరోసా సంబరాలు



**మహాముత్తారం,జూన్ 24. ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మంగళవారం బోర్లగుడెంలో రైతు భరోసా సంబరాలు స్వీట్లు పంచుతూ ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పక్కల సడవలి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని,నాడు నేడు ఎప్పటికీ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కృషి చేస్తుందని తెలిపారు. సాగుకు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోస సకాలంలో వేసిన సందర్భంగా కృతజ్ఞతగా రైతు భరోసా సంబరాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, వెన్నపురెడ్డి సాంబశివారెడ్డి మాజీ ఎంపీటీసీ వావిల్లా పాపయ్య,, సీనియర్ నాయకులు సుధాటి సుగుణాకర్ రావు, ఠాకూర్ నాయక్,సకినాల రవి, పర్ష వేణి, సమ్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మారపాక రాజేంద్రప్రసాద్, జాటోత్ పవన్ కళ్యాణ్, సంపత్, గుండాల మహేందర్, పులియాల సంపత్, మరియు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు

**-రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖీ.**



**బయ్యారం, జూన్ 24. ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతటా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు వేదికలలోని రైతులతో రైతు భరోసా పథకంపై ముఖా-ముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం,కొత్తపేట రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు.రైతు వేదికల్లో రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో రైతులు హాజరై ముఖ్య మంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. బయ్యారం రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాంజీ,ఎమ్ పిడీఓ విజయలక్ష్మి,గంధంపల్లి కొత్తపేట రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు,ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,కారుబోతుల రామ్మూర్తి,గట్టు శ్రీనివాస్, బోడా సాయి క్రిష్ణ, సపవత్ రాందాస్,ఇస్మాయిల్,రైతులు కండేపూనేని సుధాకర్,చల్లా క్రిష్ణ,చాట్ల పాపారావు,బురా శంకర్,భూక్యా బాలకిషన్,బూర శ్రీను,పెన్గొండ పుల్లయ్య,పుల్లూరి బాలరాజు,ధారా రఘుపతి,గుర్రం అన్నపూర్ణ,భర్మవత్ పద్మ రైతాంగం పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి యువకుడు మృతి



**మహాముత్తారం,జూన్ 24.** ప్రజాజ్యోతి:గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ రాజయ్య తెలిపిన వివరాల ప్రకారంయహా ముత్తారం గ్రామంలోని నేతగానిపల్లికి చెందిన మంతెన రంజిత్(15) ఈ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్నాడు.డిఫెన్స్ లో పనిచేయడం చాలా ఇష్టంగా ఉండి దాని గురించి కరీంనగర్ లోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ నందు అడ్మిట్ అయ్యాడు.అకాడమీ వారు నిర్వహించిన పరీక్షలో ఫెయిల్ అయ్యి ఇంటికి వచ్చి ఏమి చేయాలో అర్థం కాక సోమవారం ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భూపాల్ పల్లిలోని వంద పడకల హాస్పిటల్ లో చేర్పించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ హాస్పిటల్ లో చేర్పించారు.చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మరణించాడు. మృతుడి తండ్రి మంతెన రాజబాబు ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాజయ్య తెలిపారు.

## పంట సీజన్ లో రైతులను ఆదుకున్న రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



**పాలకుర్తి జూన్ 24/ ప్రజా జ్యోతి /** రైతుల పంట సీజన్ లో తొమ్మిది రోజులలో 9వేల కోట్లకు పైగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా లో ఎమ్మెల్యే యషశ్విని రెడ్డి, రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కార్యదర్శి బైరు భార్గవ్, అడ్డూరి రవీందర్రావు, యాక సోమయ్య, కారు పోతుల శ్రీనివాస్,ఆది నారాయణ, మొలుగూరి యాకయ్య. బొమ్మగాని భాస్కర్, ఎడవెల్లి సోమ మల్లయ్య, డాక్టర్ జి వై సోమయ్య, గాదెపాక భాస్కర్., బీసు లలిత, బండిపెల్లి మనమ్మ, గోనె మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, కార్యదర్శి పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, కామారపు సునీల్, నారగోని ఎల్లయ్య, గాదపాక ఎల్లయ్య, పసులాది యాక స్వామి,తదితరులు పాల్గొన్నారు.